నమస్తే తెలంగాణ

మన రాష్ట్రం మన పత్రిక

NAMASTE TELANGANA

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD

www.ntnews.com /ntdailyonline

బుధవారం WEDNESDAY 28.8.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 14+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 14 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 ‖ సంచిక (Issue): 64 ‖ వెల (Price) రూ.6.50

నమస్తే తెలంగాణ నిపుణ Guide to Excellence

పోటీ పరీక్షలు, అకడమిక్‌కు సంబంధించిన మెటీరియల్ నేటి 'నిపుణ' ఈ పేపర్‌లో..

బుధవారం, సూర్యోదయం: 6-01, సూర్యాస్తమయం: 6-33. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం వర్ష రుతువు శ్రావణ మాసం కృష్ణ పక్షం తిథి: దశమి రాత్రి 1-20 వరకు. నక్షత్రం: మృగశిర పగలు 3-53 వరకు. వర్జ్యం: రాత్రి 12-33 నుంచి రాత్రి 2-13 వరకు. రాహుకాలం: పగలు 12-17 నుంచి పగలు 1-50 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-52 నుంచి పగలు 12-42 వరకు. అమృతకాలం: సాయంత్రం 6-59 నుంచి రాత్రి 8-36 వరకు.

కవితకు బెయిల్

20 నెలల దర్యాప్తులో తేల్చింది సున్నా!

165 రోజుల నిర్బంధం తర్వాత విడుదల

మంజూరు చేసిన సుప్రీంకోర్టు.. కుట్రలను ఛేదించుకొని గెలిచిన న్యాయం

వడ్డీతో చెల్లిస్తం!

"నేను మొండిని.. జైలుకు పంపి జగమొండిని చేశారు..

నేను కేసీఆర్ బిడ్డను తప్పచేసే ప్రసక్తే లేదు: కవిత

- కాంగ్రెస్, బీజేపీ మూకుమ్మడి కుతంత్రం
- రాజకీయ కక్షతో ఢిల్లీ మద్యంపాలసీ కేసు
- రెండేండ్లుగా విచ్చలవిడిగా విషప్రచారం
- బెయిల్ వచ్చిన 5 నిమిషాల్లోపే అక్కసు
- కాంగ్రెస్, బీజేపీ నేతల అడ్డగోలు వ్యాఖ్యలు

హైదరాబాద్, ఆగస్టు 27 (నమస్తే తెలంగాణ): జాతీయ పార్టీల మూకుమ్మడి రాజకీయ కుట్రలు భగ్నమయ్యాయి.. తెలంగాణ ఆడబిడ్డ 165 రోజులు కారాగారవాసం నుంచి బయటికి వచ్చింది. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. 20 నెలలపాటు విచారణ జరిపి.. 493 మంది సాక్షులను, 57 మంది నిందితులను ప్రశ్నించి.. 50 వేల పేజీల డాక్యుమెంట్లు సమర్పించినా ఇప్పటివరకు తేల్చిందేమీ లేదని విచారణ సందర్భంగా సీబీఐ, ఈడీకి సుప్రీంకోర్టు తలంటింది. మెసేజ్‌లు డిలీట్ చేయడం, ఫోన్ ఫార్మాట్ చేశారని చెప్పడం తప్ప ఇంకా ఏమైనా సాక్ష్యాలు ఉంటే చూపెట్టాలని నిలదీసింది. కేవలం ఆరోపణలతో ఒక ఆడబిడ్డను ఎన్నాళ్లు జైలులో ఉంచుతారని ప్రశ్నించింది. మనీలాండరింగ్ 2వ పేజీలో

మంగళవారం రాత్రి జైలు నుంచి విడుదలైన అనంతరం తన కుమారుడిని చూసి కవిత భావోద్వేగం. చిత్రంలో భర్త అనిల్, సోదరుడు కేటీఆర్, హరీశ్‌రావు ఉన్నారు.

- బీఆర్ఎస్ సంబురాలు

కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంపై హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో బీఆర్ఎస్ శ్రేణుల సంబురాలు

ఐదునెలల నిర్బంధం తర్వాత ఎమ్మెల్సీ కవితకు సుప్రీంకోర్టు బెయిల్ మంజూరు చేయడంతో బీఆర్ఎస్ శ్రేణుల ఆనందానికి అవధుల్లేవు. బుధవారం మధ్యాహ్నం సుప్రీంకోర్టు ఆదేశాలు వెలువడిన వెంటనే కార్యకర్తలు అటు ఢిల్లీలోనూ, ఇటు రాష్ట్రంలోనూ సంబురాలు జరుపు కొన్నారు. 'అంతిమ విజయం న్యాయానిదే' అంటూ నినాదాలు చేశారు. కవితకు మద్దతుగా సోషల్ మీడియా హోరెత్తింది. సత్యమేవ జయతే హ్యాష్‌ట్యాగ్ జాతీయస్థాయిలో ట్రెండింగ్‌లో నిలిచింది. అలాగే కవితకు బెయిల్ రావడాన్ని జాతీయ మీడియా ప్రముఖంగా ప్రమరించింది. పలు టీవీ చానళ్లు డిబేట్లు నిర్వహించాయి. కాగా, ఎమ్మెల్సీ కవిత, బీఆర్ఎస్ నేతలు నేడు హైదరాబాద్ చేరుకోనున్నారు.

బండివి చౌకబారు ప్రేలాపనలు

- ఎమ్మెల్సీ కవితకు న్యాయస్థానం ఇచ్చిన బెయిల్‌ను కాంగ్రెస్, బీఆర్ఎస్ బంధంతో పోల్చడం దుర్మార్గం
- ఆయన వ్యాఖ్యలను కోర్టు ధిక్కరణగా పరిగణించాలి
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తికి కేటీఆర్ విజ్ఞప్తి
- బెయిల్ వస్తే 5 నిమిషాల్లోనే అక్కసా?: వేముల
- బీజేపీ, కాంగ్రెస్‌కు అభ్యంతరమెందుకు?: తలసాని
- ఆ రెండు పార్టీలకు ఇదేం పైశాచిక ఆనందం: గంగుల
- బండి వ్యాఖ్యలు అజ్ఞానానికి పరాకాష్ట: నిరంజన్‌రెడ్డి
- బీజేపీ కక్షసాధింపు బట్టబయలు: కొప్పుల ఈశ్వర్
- కోర్టుల్ని ప్రభుత్వాలు నడుపుతయా?: శ్రీనివాస్‌గౌడ్

అభియోగాలు సరే..

దర్యాప్తుపై ప్రశ్నల వర్షం

ఆధారాలేవి?

ఇది కుంభకోణమా? అయితే, రుజువేందో చూపండి!

ఇన్నాళ్లలో కనీసం ఒక్క ఆధారమైనా సమర్పించారా?

'ఢిల్లీ మద్యం కేసు'లో సీబీఐ, ఈడీకి సుప్రీం చీవాట్లు

జస్టిస్ బీఆర్ గవాయ్

జస్టిస్ కేవీ విశ్వనాథన్

మహిళల పట్ల కోర్టులు మరింత సానుభూతితో వ్యవహరించాలి

విద్యావంతులైన, ఉన్నతహోదా కలిగిన మహిళ బెయిల్ పొందేందుకు అనర్హురాలు అవుతుందా? ఢిల్లీ హైకోర్టు వ్యాఖ్యలపై ధర్మాసనం అసహనం

- ఆరోపణలతో ఎవరినైనా నిందితుడిని చేసేస్తారా?
- చాటింగ్‌ను తొలగిస్తే, నేరం చేసినట్టు అవుతుందా?
- దాన్నే కీలక ఆధారమంటే మేమెలా ఒప్పుకొంటాం!
- న్యాయమూర్తులమైన మేం కూడా చాట్‌లు డిలీట్ చేస్తాం.. అయితే, మేము కూడా నేరం చేసినట్టేనా?
- కవిత పాత్ర ఉన్నదంటే.. అందుకు సాక్ష్యం చూపండి
- నిందితులు ఇచ్చిన స్టేట్‌మెంట్లను ఆధారాలంటే ఎలా?
- అసలు మీ విచారణ సరైన పద్ధతిలోనే జరిగిందా?
- 50వేల పేజీల డాటా.. రూపాయైనా రికవరీ కాలేదా?
- ఫోన్ ఫార్మాటింగ్‌కు, ఫోన్ ట్యాంపరింగ్‌కు తేడా లేదా?
- ఢిల్లీ మద్యంకేసులో ఈడీ, సీబీఐకి సుప్రీం ప్రశ్నలవర్షం
- దర్యాప్తు సంస్థల విచారణ పూర్తయ్యాకా కవితను జైల్లో ఉంచడాన్నితీవ్రంగా తప్పబట్టిన న్యాయస్థానం
- కవితకు బెయిల్ మంజూరుచేస్తూ ధర్మాసనం నిర్ణయం

బెయిల్ మంజూరుకు ధర్మాసనం పేర్కొన్న మూడు కారణాలు

1. ఈ కేసులో సీబీఐ ఇప్పటికే చార్జిషీట్ దాఖలు చేసింది. ఈడీ దర్యాప్తును కూడా పూర్తి చేసింది. తదుపరి ఎలాంటి విచారణకు అవకాశంలేదు.
2. ఈ కేసులో దర్యాప్తు సంస్థల నుంచి కేసు విచారణ కింది కోర్టుకు (రౌస్ అవెన్యూ కోర్టు) చేరింది. కేసు ట్రయల్ ప్రారంభం అయ్యాక నిందితులు జైల్లో కొనసాగాల్సిన అవసరం లేదు.
3. మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్‌ఏ)లోని సెక్షన్-45(1) ప్రకారం.. మహిళలకు ఉన్న ప్రత్యేక వెసులుబాటును పరిగణనలోకి తీసుకొని పిటిషనర్‌కు బెయిల్ మంజూరు చేస్తున్నట్టు ధర్మాసనం వెల్లడించింది.

న్యూఢిల్లీ, ఆగస్టు 27 (నమస్తే తెలంగాణ): ఢిల్లీ మద్యం విధానం కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ), సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ) నమోదు చేసిన వేర్వేరు కేసుల్లో బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు సుప్రీంకోర్టు మంగళవారం బెయిల్ మంజూరు చేసింది. మూడు ప్రధాన కారణాలను పరిగణనలోకి తీసుకుని బెయిల్ మంజూరు చేస్తున్నట్టు జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌తో కూడిన ద్విసభ్య ధర్మాసనం ప్రకటించింది. ఈ సందర్భంగా ఈ కేసులో ఈడీ, సీబీఐ 3వ పేజీలో

మంత్రి ఉక్కిరి బిక్కిరి

రుణమాఫీపై ఖమ్మంలో తుమ్మల ఘెరావ్

తమ రుణాల సంగతేందని నిలదీసిన రైతులు

కారు బిగొచ్చిన మంత్రి.. సహనం కోల్పోయి ఆగ్రహం

రుణమాఫీలో ప్రభుత్వ వైఫల్యానికి నిరసనగా ఖమ్మం కలెక్టరేట్ వద్ద తనను చుట్టుముట్టి నినాదాలు చేస్తున్న రైతులు, రైతు సంఘాల నేతలపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న తుమ్మల

రుణం చెల్లించినా కాని మాఫీ

2 లక్షల పైనున్న రుణం చెల్లిస్తే మాఫీ చేస్తానని మాట తప్పిన సర్కార్

ఆదిలాబాద్ జిల్లాలో వెలుగుచూస్తున్న ఉదంతాలు 13

ఖమ్మం, ఆగస్టు 27 (నమస్తే తెలంగాణ ప్రతినిధి) : వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు రైతుల సెగ తగిలింది. షరతులు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని రైతులు డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ ఎదుట సీపీఐ, సీపీఎం, రైతుసంఘాల ఆధ్వర్యంలో అన్నదాతలు ధర్నా చేశారు. కలెక్టరేట్ పక్కనే ఉన్న వీ వెంకటాయపాలెం నుంచి కలెక్టరేట్ వరకు జాతీయ రహదారిపై భారీ ప్రదర్శనతో ధర్నా చేశారు. ఈ సమయంలో కలెక్టరేట్‌లో సమీక్ష ముగించుకొని 13వ పేజీలో

ఆర్టీసీ కార్మికుల రణభేరి

యాజమాన్యం, సర్కారు నిర్లక్ష్యంపై పోరుబాట

రాష్ట్రవ్యాప్తంగా నల్లబ్యాడ్జీలతో కార్మికుల నిరసన

ఎన్నికల హామీలు అమలు చేయాలని డిమాండ్ 11

ప్రభుత్వం స్పందించకుంటే ప్రత్యక్ష పోరు: నేతలు

కౌలురైతు ఆత్మహత్య

మెదక్ జిల్లాలో అప్పుల బాధతో ఉరివేసుకున్న ప్రవీణ్ 13

ఉపాధి కరువై ఆటో డ్రైవర్ బలవన్మరణం

భద్రాద్రి జిల్లాలో ఘటన

ప్రాణం తీసుకున్న మరో నేతన్న

సిరిసిల్లలో విషాదం

పేపర్ పైనే ఫీవర్ సర్వే!

4.4 కోట్ల మందికి స్క్రీనింగ్ చేసినట్టు వైద్యశాఖ లెక్కలు 12

రాష్ట్ర జనాభాను మించి సర్వేనా?



బుల్కాపూర్ నాలా హద్దుల నిర్ధారణలో నిమగ్నమైన రెవెన్యూ, ఇరిగేషన్ సిబ్బంది

జన్వాడలో హైడ్రామా!

- ఫాంహౌస్ కూల్చివేస్తారని ఒక సెక్షన్ మీడియా అత్యుత్సాహం
- బుల్కాపూర్ నాలా హద్దుల నిర్ధారణకు యంత్రాంగం కసరత్తు
- జన్వాడలో రెవెన్యూ, నీటిపారుదల శాఖ అధికారుల పరిశీలన
- గండిపేటకు రెండు కిలోమీటర్లకుపైగా దూరంలో జన్వాడ

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి, ఆగస్టు 27 (నమస్తే తెలంగాణ)/మణికొండ: బుల్కాపూర్ నాలా హద్దుల నిర్ధారణకు అధికార యంత్రాంగం సిద్ధమైంది. రెవెన్యూ, ఇరిగేషన్ శాఖ అధికారులు మంగళవారం క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. జన్వాడలోని ఫాంహౌస్ కూల్చివేతకు రంగం సిద్ధమైందని ఒక సెక్షన్ మీడియా అత్యుత్సాహంగా ప్రచారం చేసింది. దీంతో జన్వాడలో మంగళవారం రాత్రి వరకు ఉత్కంఠ పరిస్థితులు నెలకొన్నాయి. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండల పరిధిలోని జన్వాడ-మియాఖాన్‌గడ్డ(అగ్నిపూర్) సమీపంలోని ప్రదీప్‌రెడ్డికి చెందిన ఫాంహౌస్ ముందు ఉన్న బుల్కాపూర్ నాలాను రెవెన్యూ శాఖ నుంచి ఆర్ఐ, సర్వేయర్‌తోపాటు నీటిపారుదల శాఖకు చెందిన వర్క్ ఇన్‌స్పెక్టర్ ముగ్గురు కలిసి పరిశీలించారు. నాలా విస్తీర్ణంపై టేపులు పెట్టి కొలతలు తీసుకుని వెళ్లిపోయారు. అధికారులు నాలాపై కొలతలు చేపడుతున్నారన్న విషయం సోషల్ మీడియాలో ప్రచారం కావడంతో స్థానికులు, మీడియా ప్రతినిధులు అక్కడకు చేరుకున్నారు. దీంతో స్థానికంగా ఉత్కంఠ నెలకొన్నది. హైడ్రా అధికారులు ఫాంహౌస్‌ను కూల్చివేస్తారని ప్రచారం జరగడంతో ప్రజల్లో గందరగోళం నెలకొన్నది. విషయాన్ని తెలుసుకున్న మోకిల పోలీసులు అక్కడకు చేరుకుని 11వ పేజీలో